## క్లుప్తంగా

### ప్రతిష్ఠాపన మహోత్సవాలు



గండేడ్‌: వెన్నాచేడ్‌లో ప్రతిష్ఠాపన మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం రాత్రివరకు ఉత్సవాలు జరగనున్నాయి. శుక్రవారం ధ్వజ స్తంభాలు, అమ్మవార్ల విగ్రహాలు, బొడ్రాళ్లను ఊరేగించారు. గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

### అధ్యక్షుడిగా తిరుపతి

బాలానగర్‌: మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు ఆయన శుక్రవారం పేర్కొన్నారు.

### విద్యార్థులకు అభినందన

మిడ్జిల్‌: జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు మిడ్జిల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చెందిన జశ్వంత్, రాజేందర్, మోహన్ ఎంపికైనట్లు పీడీ పరుశరాములు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను శుక్రవారం ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

### ఫర్నీచర్ అందజేత

జడ్చర్ల టౌన్‌: పట్టణానికి చెందిన నరేందర్‌గౌడ్ డీఎస్పీగా హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తున్నారు. తన తల్లి యాదమ్మ జ్ఞాపకార్థం తాను చదువుకున్న స్థానిక డిగ్రీ కళాశాలకు కుర్చీలు, ఇతర ఫర్నీచర్ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో మధుసూదన్, శశిధర్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్య సాధనపై విద్యార్థులు దృష్టి పెట్టాలి

మిడ్జిల్‌: విద్యార్థులు లక్ష్య సాధనపై దృష్టి పెట్టాలని ఏఎస్ఐ రాములు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు లక్ష్య సాధనపై ప్రేరణ తరగతులు నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులతో మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. అనంతరం నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ వెంకటయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

### లారీ బోల్తా : తప్పిన ముప్పు



అడ్డాకుల: మూసాపేట మండలం అచ్చాయపల్లి సమీపంలో జాతీయ రహదారిపై అదుపు తప్పి లారీ(కంటెయినర్) బోల్తా పడిన ఘటనలో అదృష్టవశాత్తు డ్రైవర్‌కు ముప్పు తప్పిపోయింది. బాధితుడి వివరాల ప్రకారం... శాఖాపూర్ గ్రామానికి చెందిన శ్రీధర్‌రెడ్డి బెంగళూర్ నుంచి లారీని హైదరాబాద్ తీసుకెళ్తున్నాడు. మార్గమధ్యలో శుక్రవారం తెల్లవారుజామున అచ్చాయపల్లి స్టేజీ వద్ద కల్వర్టు దాటిన తర్వాత లారీ అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తాపడింది. లారీ నడుపుతున్న శ్రీధర్‌రెడ్డి అదృష్టవశాత్తు స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయట పడ్డాడు. క్రేన్ సాయంతో లారీని పైకి తీశారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

### జోరుగా అభ్యర్థుల ప్రచారాలు

**ఏజెంట్లకు ఓటు వేస్తారా?**

గండేడ్‌: సంక్షేమ పథకాల్లో కమిషన్లు దండుకునే ఏజెంట్లకు ఓటు వేస్తారా?.. ఒకసారి ఆలోచించుకోవాలని పరిగి కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జక్లపల్లి, జిన్నారం తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మాటలు నమ్మవద్దని అన్నారు. మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శాంతి, ఎంపీటీసీ వెంకట్‌రాం రెడ్డి, మాజీ సర్పంచ్ మొగులయ్య పాల్గొన్నారు.

**అభివృద్ధికి పట్టం కట్టండి**

గండేడ్/మహమ్మదాబాద్‌: గ్రామాల్లో అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డికి ఓటేయాలని ఆయన సతీమణి ప్రతిమారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆశిరెడ్డిపల్లి, నంచర్ల తదితర గ్రామాల్లో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఎంపీపీ మాధవి, మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీ, మాజీ జడ్పీటీసీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**ఒక్క అవకాశం ఇవ్వండి**

అడ్డాకుల: తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి కోరారు. మూసాపేట మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీలో చేరారు. శెట్టిశేఖర్, రామన్‌గౌడ్, బగ్గి కృష్ణయ్య, జగదీశ్వర్, బాలనర్సిములు, సంతోష్, తిరుపతయ్యగౌడ్, లక్ష్మీనారాయణ ఉన్నారు.

**ప్రజా ఏక్తా పార్టీ ప్రచారం**

భూత్పూర్‌: మున్సిపాలిటీతో పాటు అమిస్తాపూర్‌లో శుక్రవారం ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థి గడ్డం ఎల్లప్ప ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రెషర్ కుక్కర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

# బీజేపీ, కాంగ్రెస్‌లను తరిమేద్దాం



కోడూర్‌లో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



జామా మసీదు సమీపంలో బీఆర్ఎస్ చేపట్టే పథకాలను వివరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ రూరల్/మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటేస్తే కష్టాలు కోరి తెచ్చుకున్నట్టేనని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వ్యాఖ్యానించారు. 55 ఏళ్ల పరిపాలించిన ఆ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని, కనీసం తాగడానికి గుక్కెడు నీరు కూడా దొరకని పరిస్థితి ఉండగా.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక పరిస్థితులను మార్చివేశామని అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కోడూర్, అప్పాయిపల్లి గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇన్నాళ్లుగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్, బీజేపీ తాము తప్ప మరెవరూ అధికారంలో ఉండొద్దు అనేలా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వస్తే జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలను తరమాలని పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది పాలమూరు –రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా కర్వెన, ఉదండాపూర్ రిజర్వాయర్ల నుంచి అన్ని చెరువులు, కుంటలు నింపి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని తెలిపారు. సాగునీటిని అందించి వ్యవసాయాన్ని పండుగ చేస్తామని అన్నారు. పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకు ప్రతి దశలో ఏదో ఒక సంక్షేమ పథకం అందిస్తున్న పార్టీ ఏదైనా ఉంటే అది బీఆర్ఎస్ మాత్రమేనని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామానికి రూ. కోట్లు ప్రభుత్వ నిధులను అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

ఒక్క కోడూర్ గ్రామాన్ని తీసుకుంటే 2014కు ముందు 294 మందికి రూ. 200 పింఛన్ నెలకు రూ. 27 వేలు ఇస్తే.. ఇప్పుడు తాము 362 మందికి రూ. 2,016, రూ. 4,016 పింఛన్ నెలకు రూ. 8.41 లక్షలు ఇస్తున్నామని చెప్పారు. పింఛన్ల కోసమే ఇప్పటి వరకు కోడూర్ గ్రామానికి రూ. 10.10 కోట్లు అందించినట్లు వెల్లడించారు. రైతుబంధు ద్వారా రూ. 9.5 కోట్లు ఇచ్చి రైతులను ఆదుకున్నట్లు తెలిపారు. మరోసారి తనకు అవకాశం ఇచ్చి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి చేస్తానని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని జామా మసీదు వద్ద నమాజు అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ముస్లిం మైనారిటీలకు తెలంగాణ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టిందన్నారు. అంతకుముందు ఖలీల్‌చౌక్ సమీపంలోని షరీఫ్ హజ్రత్ ఖాజా ఇబ్రహీంషాఖాద్రి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రెహమాన్, జామా మసీదు కమిటీ అధ్యక్షుడు అహ్మద్‌అలీసనా, బీఆర్ఎస్ మైనారిటీ విభాగం నాయకులు మోసిన్, ఇమ్రాన్, జకీ తదితరులు పాల్గొన్నారు. కాగా, స్థానిక 27వ వార్డు పరిధిలో బీఆర్ఎస్ తరఫున మాజీ కౌన్సిలర్ పద్మజ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకురాళ్లు శోభ, వరలక్ష్మీగౌడ్, లక్ష్మీకళ, నాయకులు బాలరాజ్‌యాదవ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంక్షేమానికి రూ. 100 కోట్లు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయవాదుల సంక్షేమం కోసం రూ. 100 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసిందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మహబూబ్‌నగర్ లీగల్ సెల్ జేఏసీ నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం హన్వాడ మండలం వేపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్, ఎంపీపీ సుధాశ్రీ, జెడ్పీటీసీ సభ్యురాలు పి.వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ కె.అనిత, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, కోఆప్షన్ సభ్యుడు అల్లావోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



కోడూర్‌లో మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను ఎత్తుకున్న కార్యకర్తలు



మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న న్యాయవాదులు

# కాంగ్రెస్ గ్యారంటీలు బూటకం



మరికల్‌లో మాత్స్యకారులను ఓట్లు అడుగుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

మరికల్‌: అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం, పెద్దచింతకుంట, ఎలిగండ్లలో శుక్రవారం ఆయన ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. ప్రతిపక్షల మాటలు నమ్మి వారికి ఓటు వేస్తే మరో 50 ఏళ్లు రాష్ట్రం వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. మరోసారి ఓట్లతో దీవిస్తే సేవ చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖ, ఎంపీపీ శ్రీకళ, తిరుపతయ్య, కృష్ణారెడ్డి, బసంత్, రామస్వామి, రవి, గోపాల్, సుజాత పాల్గొన్నారు.

**కేసీఆర్‌తోనే సంక్షేమ పథకాలు**

కోయిల్‌కొండ: సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమ పథకాలు అందుతాయని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేందర్‌రెడ్డిని అత్యధిక మెజారీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కుమ్మరిరాజు, లక్ష్మీనారాయణ, పానుగంటి నాగేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



దామరగిద్దలో ప్రచారం నిర్వహిస్తున్న స్వాతిరెడ్డి

**ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి**

దామరగిద్ద: కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అభ్యర్థి రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రైతులకు 24 గంటల విద్యుత్, రైతు బీమా, రైతుబంధు వంటి పథకాలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లావణ్య, జ్యోతి, సర్పంచ్ ఆశమ్మ, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, సువర్ణమ్మ, ఆశన్న, ఎంపీపీ నర్సప్ప, వింగ్ అధ్యక్షుడు ఈదప్ప, భీమయ్యగౌడ్ పాల్గొన్నారు.

## ఓటర్లను మభ్యపెడితే కఠిన చర్యలు

కోయిల్‌కొండ: ఓటర్లను మభ్యపెట్టి తాయిళాలు ఇచ్చి, ఓటు వేయించుకునేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్పీ సురేష్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని వింజామూర్, ఎల్లారెడ్డిపల్లి, శేరివెంకటాపూర్, లింగల్‌చేడ్, సూరారం, బూర్గుపల్లి, తీర్మలంపల్లి, కనాయపల్లి, రాంపూర్, దమాయపల్లి, కేశ్వాపూర్, గ్రామాల్లో టిబెటన్ బోర్డర్ పోలీస్, కోయిల్‌కొండ పోలీసులతో కలిసి రూట్‌మార్చ్ నిర్వహించారు. ఎస్ఐ విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రచారం



నవాబుపేట: ఎన్నికల ప్రచారంలో తన సోదరుడిని గెలిపించాలని జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థి అనిరుధ్‌రెడ్డి సోదరుడు దుశ్యంత్‌రెడ్డి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూచూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సురేష్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 20 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరారు. దుశ్యంత్‌రెడ్డికి కూచూర్‌కు చెందిన గొల్లకురుమలు గొర్రెపిల్ల, గొంగడిని బహుమతిగా అందించి ఓటు వేస్తామని మాటిచ్చారు.

## పుస్తకంతోనే వికాసం



జడ్చర్ల టౌన్‌: పుస్తకంతోనే వికాసం పెంపొందుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పియ చిన్నమ్మ అన్నారు. శుక్రవారం జడ్చర్ల కేంద్రంలో ప్రారంభించిన గ్రంథాల వారోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె పాఠకులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆసక్తిగా తిలకించిన ఆమె గ్రంథాలయంలో ఉన్నటువంటి అరుదైన పుస్తకాలతో ఎంతో విజ్ఞానం చేకూరుతుందని అన్నారు. ఇలాంటి పుస్తకాలను పాఠకులు ఆసక్తితో చదవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ మేధావులు పుస్తక పఠనంతోనే ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని గుర్తు చేశారు. సీనియర్ అధ్యాపకులు డాక్టర్ కవిత, నీరజ, విజయ్ కుమార్, రజని, నాగరాజు, నర్సింహ, రవి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పోల్కంపల్లిలో సహకార వారోత్సవాలు



అడ్డాకుల: మూసాపేట మండలం పోల్కంపల్లిలో శుక్రవారం సహకార సంఘం వారోత్సవాలను నిర్వహించారు. 70వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, సులభంగా వ్యాపారం చేయడంలో సహకార సంఘాల పాత్రపై రైతులతో విశ్లేషణ చేపట్టారు. అనంతరం రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జాయింట్ రిజిస్ట్రార్లు పరిమళదేవి, ఆర్.సంగీత, వసంత, మహబూబ్‌నగర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బాషమ్మ, సొసైటీ సీఈఓ బాస్కర్‌గౌడ్, సిబ్బంది బాలకిష్టయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ కంపెనీ సందర్శన

జడ్చర్ల టౌన్‌: బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్‌సీసీ 37 కంపెనీని తెలంగాణ 8వ బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ ఎస్‌కే సింగ్ శుక్రవారం సందర్శించారు. కేడేట్స్‌ను నుంచి గౌరవ వందనం స్వీకరించారు. రికార్డులను, కార్యకలాపాల డైరీని పరిశీలించారు. విద్యార్థులకు ఇష్టపడి కష్టపడాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపాల్ డా. అప్పియ చిన్నమ్మ, సదాశివయ్య, ఎన్‌సీసీ విద్యార్థులు ఉన్నారు.

# ఉద్యమకారులకు దక్కని గౌరవం



ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఏపీ మిథున్‌రెడ్డి తదితరులు



పార్టీలో వారితో జితేందర్ రెడ్డి తదితరులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు సరైన గౌరవం దక్కలేదని పాలమూరు అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి ఏపీ మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక 25వ వార్డు పరిధిలోని గోల్‌మసీదు ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల పేరిట తెలంగాణ సెంటిమెంట్‌తో గెలిచిన తర్వాత సీఎం కేసీఆర్ ఎవరినీ పట్టించుకోలేదని ఆరోపించారు. ముఖ్యంగా తెలంగాణ ద్రోహులను మంత్రివర్గంలో చేర్చుకుని తమ పబ్బం గడుపుకొంటున్నారని విమర్శించారు. ఈసారి తనను గెలిపిస్తే స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

**45స్థానాల్లో గెలుపు మాదే...**

హన్వాడ: ప్రస్తుతం జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 45స్థానాల్లో గెలువబోతున్నట్లు మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని మండలపార్టీ అధ్యక్షుడు వెంకటయ్య నివాసంలో విలేకరులతో సమావేశమై మాట్లాడారు. కాంగ్రెస్ హామీలను నమ్మవద్దని అన్నారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలు అమలుకాక ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నట్లు ఇటీవల ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పత్రికా ముఖంగా వివరించారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీకి ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతోందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఇటీవల ఆ పార్టీలో చేరిన సురేందర్‌రెడ్డి ఇద్దరూ ఒక్కటేనని, పదేళ్లపాటు ప్రజలకు కనబడకుండా పోయిన నాయకులు ఇప్పుడు ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రజలముందుకు వచ్చారని అన్నారు. బీఆర్ఎస్ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నదని వివరించారు. గత పదేళ్ల కాలంలో డబుల్‌బెడ్‌రూం, రేషన్‌కార్డులు, ఆసరాపింఛన్లు, దళితబంధు, బీసీబంధు వంటి వివిధ పథకాలు ప్రజలకు అందక ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తోందన్నారు. త్వరలో రాష్ట్రంలో బీజేపి సర్కార్ ఈనెల 20న ఈటెల రాజేందర్ మండలకేంద్రానికి వస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి వివరించారు. మండలకేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. పలు గ్రామాల యువకులు పార్టీలో చేరారు. జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి కొండాబుచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ బాలమణి, నాయకులు పాల్గొన్నారు.

## 'పాలమూరు'ను అడ్డుకున్న వారికి బుద్ధిచెప్పాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్/అడ్డాకుల: పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును అడ్డుకున్న కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలని, వారు కోర్టుల్లో కేసు వేయడంతోనే ప్రాజెక్టు పూర్తి చేయడంలో ఆలస్యం జరిగిందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం కప్పెట, పాత మొల్గర, కొత్త మొలగర్లలో గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం కొత్తకోట ఎంపీపీ గుంతా మౌనిక ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కి చెందిన మాజీ వైస్‌ఎంపీపీ బాల్‌రాజ్, కనిమెట్టకు చెందిన 70 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ నరేష్ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు నర్సింహులు గౌడ్, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, ముడా డైరెక్టర్లు చంద్రశేఖర్ గౌడ్, సాయిలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నందిపేట, దాసర్‌పల్లి గ్రామాల్లో శుక్రవారం రాత్రి ప్రచారం చేశారు. జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: మండలంలోని కనిమెట్టలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ వైస్ ఎంపీపీ వాకిటి బాలరాజుతో పాటు 60మంది, కొత్తకోటకు చెందిన 20మంది ఎంపీపీ గుంత మౌనిక ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.

## మోసపూరిత హామీలు నమ్మవద్దు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

బాలానగర్: ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎలా ఎదుర్కోవాలో తెలియక కాంగ్రెస్ నాయకులు ఇష్టారీతిలో మోసపూరిత హామీలు ఇస్తున్నారని.. నమ్మవద్దని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మోతీఘణాపూర్, పెద్దయాపల్లి, గుండేడ్, నేరళ్లపల్లి, ఉడిత్యాల తదితర గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే నాయకులను ఎప్పుడూ అడుక్కుంటూ ఉండాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. గతంలో ఉన్న పరిస్థితి గుర్తు తెచ్చుకోవాలన్నారు. ఆయన వెంట జీసీసీ చైర్మన్ వాల్యానాయక్, డీసీఎంఎస్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటచారి, శ్రీనివాస్ రావు, ప్రతాప్ రెడ్డి, యాదగిరి రెడ్డి పాల్గొన్నారు.

నవాబుపేట: కొల్లూర్, పోమాల్, కేశవరావుపల్లి, లోకిరేవు, లింగంపల్లి, కామారం గ్రామాల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తనయుడు స్వరణ్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ గెలిస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. అధ్యక్షుడు నర్సింహులు, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి ఉన్నారు.

## గెలుపు కోసం పనిచేయండి

దేవరకద్ర: బీజేపీ గెలుపు కోసం పని చేయాలని మహారాష్ట్ర బీజేపీ ఎమ్మెల్సీ రమేశ్ కూప కోరారు. శుక్రవారం దేవరకద్రలో జరిగిన బూత్ కమిటీ, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌ల సమ్మేళన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఇన్‌చార్జ్ డోకూర్ పవన్ కుమార్‌రెడ్డి, అభ్యర్థి కొండ ప్రశాంత్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.